క్లుప్తంగా

ఇస్త్రీపెట్టె అందజేత

లక్ష్మణచాంద: మండల కేంద్రానికి చెందిన చిన్నమ్మ అనే పేదింటి మహిళకు వరల్డ్ విజన్ అనే స్వచ్ఛంద సంస్థ రూ.ఐదు వేల విలువైన ఇస్త్రీ పెట్టెను సమకూర్చింది. గురువారం నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ సదరు మహిళకు ఇస్త్రీ పెట్టె అందించారు. స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ హనుమన్న, సభ్యులు అశోక్, గ్రామస్తులు రమేశ్, రజనీకాంత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆవాసం సందర్శన

భైంసాటౌన్: పట్టణంలోని వివేకానంద ఆవాసంలో అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించి ఉచిత విద్యనందించడం అభినందనీయమని బాలల సంక్షేమ సమితి సభ్యుడు జన్ను అనిల్ అన్నారు. గురువారం ఆవాసం సందర్శించి పిల్లలతో మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న సేవల గురించి ఆవాసం కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో స్వప్న, ఫిర్దోస్ జబీన్, డీసీపీఓ మురళి, ఆవాసం సభ్యులు ఉన్నారు.

అడవి పందులతో నష్టం



దెబ్బతిన్న వరి పంట

ఖానాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో వరి పొలాలను అడవిపందులు ధ్వంసం చేస్తున్నాయి. దీంతో తమకు నష్టం వాటిల్లుతోందని రైతులు వాపోతున్నారు. అధికారులు అడవి పందుల నివారణకు చర్యలు చేపట్టి.. నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలని ఖానాపూర్ రైతులు మ్యాకల గంగన్న, అడ్ప లక్ష్మి, బోరువొంతల నాగేశ్, రమణ వేడుకుంటున్నారు.

పాఠశాలలు తనిఖీ

నర్సాపూర్ (జి): మండలంలోని సాయినగర్ తండా, బూర్గుపల్లి(జి), సూర్యంతండా, గొల్లమాడ గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను గురువారం ఎంఈఓ కిషన్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం అమలు, ఈనెల 21 నుంచి నిర్వహించే ఎఫ్ఏ–1 పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజనం అమలు, విద్యార్థుల పుస్తక పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏవోగా ఎంపిక



రాథోడ్ మనీష

కుభీర్: మండలంలోని దావుజీనాయక్ తండాకు చెందిన రాథోడ్ మనీష వ్యవసాయాధికారి (ఏవో)గా ఎంపికయ్యారు. 2022లో ఏవో ఉద్యోగానికి పరీక్ష రాయగా.. 2023లో వచ్చిన ఫలితాల్లో మనీష కొలువుకు ఎంపికైంది. ఇన్నిరోజులు పెండింగ్‌లో ఉంచిన ప్రభుత్వం ఇటీవల మనీషకు పోసింగ్ ఇచ్చి తానూరు మండలానికి ఏవోగా కేటాయించింది. దీంతో బుధవారం మనీష బాధ్యతలు స్వీకరించారు. ఆమె తండ్రి శంకర్ సోన్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ కాగా, భర్త దిలీప్ ఓ ప్రైవేటు ఉద్యోగి. భర్త, తండ్రి ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించినట్లు మనీష తెలిపింది. ఆమెను పలువురు గిరిజన నాయకులు అభినందించారు.

100కు ఫోన్ చేయండి

లక్ష్మణచాంద: ఆపద వస్తే ఆందోళన చెందకుండా 100కు డయల్ చేయాలని ఎస్సై సుమలత అన్నారు. గురువారం మండలంలోని ధర్మారంలో గ్రామస్తులకు డయల్ 100పై అవగాహన కల్పించారు. ఆకతాయిలు వేధించినా.. అనుమానితులు కన్పించినా 100కు ఫోన్ చేయాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని.. అపరిచితుల నుంచి ఫోన్‌కు వచ్చే లింక్‌లను ఓపెన్ చేయవద్దన్నారు. ఓటీపీలు ఎవరికీ చెప్పవద్దన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరి పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఖానాపూర్: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిండుకుండలా మారిందని.. ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహం దృష్ట్యా గోదావరి నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సారెస్పీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలిన నేపథ్యంలో జాలర్లు, ఇతరులు గోదావరి వైపు వెళ్లవద్దని సూచించారు.

ఉపాధి గ్రామసభ

లక్ష్మణచాంద: మండలంలోని బాబాపూర్‌లో గురువారం ఉపాధిహామీ గ్రామసభ నిర్వహించగా ఎంపీడీవో రాధ హాజరై మాట్లాడారు. 2025–26లో చేపట్టే ఉపాధి పనులు గుర్తించి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. అభివృద్ధి పనులను పథకంలో చేర్చాలని సిబ్బందికి సూచించారు. ఏపీఓ ప్రమీల, టీఏ దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణమెలా?

- అధ్వానంగా మలక్‌చించోలి–జౌళి మార్గం
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు



తారు పోయి మట్టిరోడ్డులా జౌళి–మలక్‌చించోలి మార్గం



ఎగుడుదిగుడుగా మారిన రహదారి

సారంగాపూర్: మండలంలోని మలక్‌చించోలి నుంచి నారాయణపల్లి మీదుగా జౌళి గ్రామం వరకు ఉన్న నాలుగు కిలోమీటర్ల బీటీరోడ్డు అధ్వానంగా మారింది. తారు పోయి మట్టిరోడ్డులా మారడంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలంలో, అత్యవసర పరిస్థితుల్లో ఈరోడ్డు గుండా ఆసుపత్రికి వెళ్లాలంటే ప్రయాణం నరకంగా మారుతుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తమ సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

15 ఏళ్ల కిందట రోడ్డు..

2009లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్‌యోజన్ పథకం కింద సారంగాపూర్ మండలంలోని మలక్‌చించోలి నుంచి జౌళి వరకు నాలుగు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించారు. అది కొన్నేళ్లు బాగానే ఉన్నా.. కాలక్రమేణా కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు నడవడంతో తారు పోయి గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో నిత్యం ఆర్టీసీ బస్సు నాలుగు ట్రిప్పులు నడుస్తుంది. నిర్మల్ నుంచి మలక్‌చించోలి వరకు రోడ్డు బాగానే ఉన్నా.. మలక్‌చించోలి నుంచి జౌళి వరకు రోడ్డు గుంతలమయంగా మారింది.

లోలెవెల్ వంతెనలతోనూ ఇబ్బందులే..

మలక్‌చించోలి–జౌళి మార్గంలో మూడుచోట్ల లోలెవెల్ వంతెనలు ఉన్నాయి. వర్షాకాలంలో స్వర్ణ ప్రాజెక్టు గేట్లు ఎత్తితే స్వర్ణ మీదుగా నిర్మల్ చేరుకోవడం వీలుకాదు. అలాంటి సందర్భంలో ఈ మార్గం గుండానే నిర్మల్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. కానీ వర్షాలు జోరుగా కురిస్తే ఈ మార్గంలో ఉన్న లోలెవెల్ వంతెనపై అప్పుడప్పుడూ వరద ఉధృతంగా ప్రవహిస్తుంది. అలాంటి సందర్భంలోనూ రాకపోకలకు ఇబ్బంది అవుతుందని.. లోలెవెల్ వంతెనల స్థానంలో హైలెవల్ వంతెనలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

మలక్‌చించోలి–జౌళి గ్రామాల మధ్య రోడ్డు దెబ్బతిన్న మాట వాస్తవమే. ఈ మార్గంలో రోడ్డు నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించాం. అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణ పనులు చేపడుతాం. లోలెవెల్ వంతెనల స్థానంలో హైలెవల్ వంతెనలు నిర్మించే విషయం సైతం ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

– దేవిదాస్, పీఆర్ జేఈ

రేషన్‌బియ్యం కోసం నిరసన

- రెండు నెలలుగా సగం మందికి అందని వైనం
- ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు



షెట్‌పల్లిలో రేషన్ దుకాణం వద్ద నిరసన తెలుపుతున్న లబ్ధిదారులు

పెంబి: తమకు రెండు నెలలుగా రేషన్‌బియ్యం పంపిణీ చేయడం లేదని గురువారం మండలంలోని షెట్‌పల్లి రేషన్‌దుకాణం ఎదుట వస్‌పెల్లి, రామ్‌గూడ, యాపలగూడ, షెట్‌పల్లి గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. గతంలో రేషన్‌బియ్యం సరిగా పంపిణీ చేయకపోవడంతో షెట్‌పల్లి డీలర్ మల్లేశ్‌ను రెవెన్యూ అధికారులు సస్పెండ్ చేసి వస్‌పెల్లి డీలర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో వస్‌పెల్లి డీలరే వస్‌పెల్లి, షెట్‌పల్లి గ్రామాల్లో రేషన్‌బియ్యం పంపిణీ చేస్తున్నాడు. షెట్‌పల్లి రేషన్ దుకాణం పరిధిలో 355 మంది లబ్ధిదారులున్నారు. సెప్టెంబర్‌లో ప్రభుత్వం నుంచి 27 క్వింటాళ్ల బియ్యం తక్కువ రాకపోవడంతో 50శాతం మందికే రేషన్ బియ్యం పంపిణీ చేశారు. అక్టోబర్ నెలలో 75 క్వింటాళ్లకు గాను 38 క్వింటాళ్లు వచ్చినట్లు డీలర్ తెలిపారు. రెండు నెలలుగా తమకు పూర్తి రేషన్ బియ్యం ఇవ్వడం లేదని గిరిజనులు వాపోతున్నారు. దీనిపై తహసీల్దార్ లక్ష్మణ్‌ను 'సాక్షి' వివరణ కోరగా సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి



ఖానాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖానాపూర్: విద్యార్థుల బోధన బకాయిలు విడుదల చేయాలనే డిమాండ్‌తో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు చేపట్టిన నిరసన నాలుగోరోజుకు చేరింది. గురువారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి వినూత్నంగా నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అధ్యాపకులు భూమి రవికుమార్, ఇనుముల స్వామి, రాజు, గోవింద్, గంగయ్య, శంకర్, వంశీ, రాజ్‌కుమార్ గౌడ్, శ్రీధర్‌గౌడ్, అశోక్, నవీన్, కమల్‌రాజ్ తదితరులు ఉన్నారు.

కుంటాల: రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని టీపీడీపీఎంఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోయ సాయిలు, గట్టుపల్లి శ్రీనివాస్, సిందే జానకీరాం పేర్కొన్నారు. కల్లూరులో అంబేడ్కర్ విగ్రహానికి వినపత్రం అందించి నిరసన తెలిపారు.

నిర్మల్‌టౌన్: పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సెక్రటరీ కొట్టూరి ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం నిర్మల్‌లోని టీజీవీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కళాశాలల నిరవధిక సమ్మెతో విద్యార్థులకు తరగతులు కొనసాగడం లేదని తెలిపారు. పట్టణ కోకన్వీనర్ మిథున్, కిరణ్, బన్నీ, సంతోష్, సంపత్, సాయి, సజన్, తదితరులు ఉన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్



పశువుకు టీకా వేస్తున్న ఎమ్మెల్యే రామారావు

ముధోల్: పోషకులు తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని పశువైద్యశాలలో గురువారం గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. వచ్చే నెల 14వతేదీ వరకు పశువైద్య శిబిరాలు నిర్వహిస్తారని.. పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి బలీక్ హైమద్, మాజీ జెడ్పీటీసీలు లక్ష్మీ నర్సాగౌడ్, రమేశ్, బీజేపీ నాయకులు రమేశ్, పోతన్న, సుదర్శన్, మండల పశువైద్యాధికారి రవీందర్, బాసర, తానూర్ పశువైద్యాధికారులు గోపాల్ మహాజాన్, ప్రకాశ్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

తానూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రైతువేదిక ఆవరణలో 149 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు చిన్నారెడ్డి, నాయకులు లక్ష్మణ్‌రెడ్డి, ఎంపీడీవో అబ్దుల్ సమద్, తహసీల్దార్ లింగంమూర్తి, సాయినాథ్ పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే రామారావు పటేల్ మండలంలోని 100 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ నారాయణ్‌పటేల్, బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు నర్సాగౌడ్, సాంప్లీ రమేశ్, మోహన్‌రెడ్డి, తాటివార్ రమేశ్, సప్పటోళ్ల పోతన్న, కదం సంతోష్, శ్రీనివాస్, జీవన్ దత్తాత్రి ఉన్నారు.

వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం



ఖానాపూర్‌లో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, బోయ సంఘసభ్యులు



లక్ష్మణచాంద తహసీల్దార్ కార్యాలయంలో..



కుంటాల : ఓలాలో..



బాసర తహసీల్దార్ కార్యాలయంలో..

ఖానాపూర్: వాల్మీకి మహర్షి జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని.. చెడుకు దూరం ఉంటూ సన్మార్గంలో నడవాలని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం పేర్కొన్నారు. గురువారం వాల్మీకి మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. పట్టణంలోని ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనంలో వాల్మీకి బోయసంఘం ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలో నివాళులర్పించారు. ఆకుల నారాయణ, నర్ర చందు, శేఖర్, జనార్దన్, నువ్వుల రాజేందర్, నరేశ్, రాజు తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి తహసీల్దార్ జానకి నివాళులర్పించారు. డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ అజీజ్, ఆర్ఐ నరేందర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో వాల్మీకి బోయ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. ఆ సంఘ అధ్యక్షుడు గిరాతి సాయన్న, వెంకటరమణ పాల్గొన్నారు.

కడెం: మండలంలోని మొర్రిగూడెం, అంబారిపేట్ గ్రామల్లో వాల్మీకి జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా బోయ కులస్తులు వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పించారు. రమేశ్, రెంకల శ్రీనివాస్, పాక భూమన్న, మహేందర్ సత్తెన్న, రమేశ్ ఉన్నారు.

బాసర: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి తహసీల్దార్ పవన్ చంద్ర నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండలంలోని దేవునిగూడెంలో గురువారం బోయ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, బోయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తానూరు: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహించారు. ముదిరాజ్ సంఘం నాయకులు పండరి, సాయినాథ్, యోగేశ్, సంతోష్, తదితరులు ఉన్నారు.

కుమురం భీంకు ఘన నివాళి



తానూరు : మొగ్లిలో నివాళులర్పిస్తున్న నేతలు



కడెంలో పూలమాల వేస్తున్న నాయకులు

తానూరు: మండలంలోని మొగ్లి గ్రామంలో కుమురంభీం వర్ధంతి నిర్వహించారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మణ్, కులసంఘాల నాయకులు లక్ష్మణ్, దత్తు, శంకర్, మారుతి తదితరులున్నారు.

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్‌లో గురువారం కుమురంభీం వర్ధంతి నిర్వహించారు. గ్రామస్తులు, నాయక్‌పోడ్ సంఘ సభ్యులు ఉన్నారు.

కడెం: మండలకేంద్రంలో గురువారం గిరిజన పోరాట యోధుడు కుమురం భీం వర్ధంతి నిర్వహించారు. కడెంలోని భీం విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. హపవత్ రాజేందర్, జడ ఇందూర్, భుక్యా కిషన్‌నాయక్, సురేశ్ నాయక్, గంగాధర్, రాజేశ్వర్ తదితరులున్నారు.

దస్తురాబాద్: ఆకొండపేట, మున్యాల గోండుగూడ, చెన్నూర్, దస్తురాబాద్‌లో గురువారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో కుమురం భీం వర్ధంతి నిర్వహించారు. తుడుందెబ్బ మండలాధ్యక్షుడు సురేందర్, కిరణ్, రాజు, సోముపటేల్, దేవురావ్, లక్ష్మీపతి, మధు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెంబి: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కుమురంభీం చిత్రపటానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు స్వప్నీల్‌రెడ్డి, రాజన్న, శ్రీకాంత్, గోపాల్, దేవేందర్‌రెడ్డి, గుడిసె రమేశ్, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి, మొహళ, లోకేశ్వరం, మన్మద్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను లోకేశ్వరం పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు ప్రారంభించారు. నాయకులు భాస్కర్‌రెడ్డి, మగ్గి భోజారెడ్డి, మారుతి అప్ప, సాయారెడ్డి, గంగాధర్, భూమన్న, శంకర్‌పటేల్ ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని వాలేగాంలో గురువారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2300 ధర చెల్లిస్తున్నామని.. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డైరెక్టర్ రమణారెడ్డి, సీఈఓ రాజేందర్, గ్రామస్తులు మాధవ్‌రావుపటేల్, లక్ష్మణ్, నవీన్ తదితరులు ఉన్నారు.

ఈరోజు

బాసరకు ఎమ్మెల్యే రాక

బాసర: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రామారావు పటేల్ పంపిణీ చేస్తారని బీజేపీ మండలాధ్యక్షుడు కిశోర్ దేశాయ్ తెలిపారు. సకాలంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

సోయా కేంద్రం ప్రారంభం

కుంటాల: మండల కేంద్రంలో శుక్రవారం సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉపకరణాలతో బోధన సులువు



ఉపకరణాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సోన్: బోధన ఉపకరణాలతో విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమవుతాయని ఎంఈవో పరమేశ్వర్ అన్నారు. గురువారం మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అంతకుముందు ఎంఈఓ బోధనోపకరణాల ప్రదర్శనను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్, సిబ్బంది రమేశ్‌బాబు, మంగమ్మ, రాధ, విజయవాణి, జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

లేగదూడను కాపాడిన యువకుడు

ఖానాపూర్: పట్టణంలోని సదర్మాట్ కాలువలో పడి కొట్టుకుపోతున్న లేగదూడను గురువారం సాయినగర్ కాలనీకి చెందిన మాదను మురళి కాపాడారు. కాలువకు రెండు వైపులా సైడ్‌వాల్ ఉండటంతో లేగదూడ గట్టుపైకి రాలేకపోయింది. యువకుడు కాలువలో దూకి లేగదూడను గట్టుపైకి తీసుకొచ్చాడు.

ఘనంగా ఓంకార్ వర్ధంతి

ఖానాపూర్: పట్టణంలో ఎంసీపీఐయూ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ వర్ధంతిని గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీటర్, సురేందర్, ప్రకాశ్, రమేశ్ తదితరులున్నారు.

బతుకమ్మ సంబరాలు

లక్ష్మణచాంద: మండలకేంద్రంలోని ద్రోణ ఉన్నత పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఆడిపాడారు. పాఠశాల కరస్పాండెంట్ సురేశ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు ముత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు..

సోన్: నిర్మల్ వ్యవసాయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన సోమా భీంరెడ్డిని గురువారం నిర్మల్‌లోని తన కార్యాలయంలో సోన్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మోహినొద్దీన్, అంబేకర్ ప్రసాద్, అజార్, నరసయ్య పాల్గొన్నారు.

బాబా ఆలయంలో భక్తుల పూజలు

కుంటాల: మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. హారతి కార్యక్రమంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పూజలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని గండి రామన్న ఆలయంలో సాయిబాబాను గురువారం నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమిరెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయి సేవా సంఘ సభ్యులు వారిని సన్మానించారు.

క్షీరాభిషేకం

దస్తురాబాద్: డీఎస్సీ నిర్వహించి పోస్టులు భర్తీ చేసినందుకు గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, యువజన సంఘం మండలాధ్యక్షుడు నరేశ్‌రెడ్డి, పుల్యానాయక్, రాజేశం, స్వామి, రంజిత్, రాజన్న, శ్రీనివాస్ ఉన్నారు.

దస్తురాబాద్ ఏఈగా శ్రీనివాస్

దస్తురాబాద్: మండల విద్యుత్ ఏఈగా తుమ్మల శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది ప్రేమ్, నజీర్, ప్రభాకర్, ఎల్లయ్య, జగన్ తదితరులు ఉన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

కుభీర్: మండలంలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో కొత్తగా చేరిన ఉపాధ్యాయులు పీఆర్టీయూలో సభ్యత్వం తీసుకున్నట్లు అసోసియేట్ సభ్యుడు పొప్పరి శంకర్ అన్నారు. మండలంలోని 15 పాఠశాలల నుంచి 22 మంది పీఆర్టీయూలో చేరినట్లు పేర్కొన్నారు. జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి, సాయికుమార్, కార్యదర్శి చంద్రశేఖర్ ఉన్నారు.

పంటలు పరిశీలన

లక్ష్మణచాంద: గతంలో చేపట్టిన పంటల సాగు సర్వేకు సంబంధించి గురువారం మండలంలోని న్యూకంజర్‌లో ఏడీఏ భాస్కర్, కనకాపూర్ ఏఈవో మౌనిక పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన ఐదుగురి పంటలను పరిశీలించి పలు వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం ఏడీఏ.. ఏఈవోకు పలు సూచనలు చేశారు.

ఎల్లమ్మ ఆలయంలో అన్నదానం

ముధోల్: పౌర్ణమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో గురువారం తిరుపతిగౌడ్ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అంతకుముందు అమ్మవారికి పూజలు చేసి నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దేవేందర్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, ఆకుల మురళీగౌడ్, కార్తీక్ తదితరులున్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

కుంటాల: బాల్యవివాహాలను అరికట్టాలని విజన్ సంస్థ కమ్యూనిటీ మొబలైజర్ అనురాధ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఓలా ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను వివరించారు. బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే 1098 హెల్ప్‌లైన్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం రాహుల్, కోఆప్షన్ మాజీ సభ్యులు హైమద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

'కేటీఆర్‌పై అక్రమ కేసులు సరికాదు'

భైంసాటౌన్: ప్రభుత్వ తప్పులు ఎత్తిచూపితే కేసులు నమోదు చేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ సమన్వయకర్త డా కిరణ్ కొమ్రేవార్ అన్నారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ.. మూసి నది ప్రాజెక్టులో భారీ స్కాం జరిగిందని ఆరోపించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కి రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆలయ కమిటీ ఎన్నిక

కడెం: మండలంలోని కొండుకూర్ గ్రామ హనుమాన్, పోచమ్మ ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా ఆకుల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పీవీరావు, ఉపాధ్యక్షులుగా క్లోం రాజిరెడ్డి, రాజన్న, క్యాషియర్‌గా నాగరాజు, కమిటీ సభ్యులుగా చంద్రహాస్, రాజేందర్, నరేశ్, రాజలింగు, జగదీశ్వర్, రాజన్న, సంజీవ్‌రెడ్డి, సత్తెన్న ఎన్నికయ్యారు.

దరఖాస్తుల ఆహ్వానం

కుంటాల: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గంటల ప్రాతిపాదికన 9 వ తరగతి నుంచి 12వ తరగతి వరకు రసాయన శాస్త్రం (కెమిస్ట్రీ) బోధించేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గురువారం ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో ఎ మ్మెస్సీ, బీఈడీ పూర్తి చేసినవారు ఈనెల21 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డెమో స మాచారం ఫోన్ ద్వారా తెలుపుతామని పేర్కొన్నారు.